
Our MULTILINGUAL VOICES

వింటర్/స్ప్రింగ్ 2024 www.houstonisd.org/voices సంపుటి III, సంచిక 2

## TELPAS కొరకు మీ బిడ్డ సిద్ధం కావడానికి ఎలా సాయపడాలి

TEXAS అసెస్‌మెంట్

# విద్యార్థులు మరియు కుటుంబాలు




STAARతోపాటుటగా ఎమర్జెంట్ బైలింగ్వల్ విద్యార్థులు విధిగా TELPAS టెస్ట్ కూడా తీసుకుంటారు. TELPAS అనేది టెక్సాస్ పబ్లిక్ స్కూల్స్‌లో ఇంగ్లిష్ భాషను నేర్చుకునే విద్యార్థుల కొరకు అసెస్‌మెంట్ కార్యక్రమం. TELPAS లోని ప్రతి అక్షరం టెక్సాస్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ ప్రొఫిషియెన్సీ అసెస్‌మెంట్ సిస్టమ్‌ను తెలియజేస్తాయి. రాష్ట్ర మరియు ఫెడరల్ ఆవశ్యకతలను తీర్చడానికి ద టెక్సాస్ ఎడ్యుకేషన్ ఏజెన్సీ TELPASని అభివృద్ధి చేసింది. నాలుగు భాషా డొమైన్‌లు—వినడం, మాట్లాడటం, చదవడం, మరియు రాయడంలో ఇంగ్లిష్ అభ్యాసకులు (ELలు) వలే గుర్తించబడ్డ K-12 విద్యార్థుల ఇంగ్లిష్ భాషా నైపుణ్యాన్ని టెస్ట్ వార్షికంగా మూల్యాంకనం చేస్తుంది. ప్రతి EL అకడమిక్ ఇంగ్లిష్ ఉపయోగంలో ప్రావీణ్యత సాధించారా అని TELPAS మూల్యాంకనం చేస్తుంది.

ఈ దిగువ లింక్ రాష్ట్ర అసెస్‌మెంట్‌ల గురించి తల్లిదండ్రులు సమాచారాన్ని అందించడానికి మరియు విద్యార్థుల కొరకు సహాయపడే వనరులను అందించడానికి దోహదపడుతుంది. తల్లిదండ్రులు మూల్యాంకన కార్యక్రమం ద్వారా బ్రౌజ్ చేయవచ్చు మరియు విడుదలైన పరీక్షలు, పుస్తకాలు కనుగొనే టూల్స్, ప్రత్యేక విద్యా ప్రక్రియపై అవగాహన పెంచడానికి వనరులు మరియు అభివృద్ధి చెందుతున్న ద్విభాషా విద్యార్థులకు మద్దతు మరియు మరెన్నో వనరులను కనుగొనవచ్చు.

విద్యార్థులు మరియు కుటుంబాల లింక్ కొరకు ఇక్కడ (*texasassessment.gov*) క్లిక్ చేయండి.

## TELPAS టెస్టింగ్ విండో 2023-2024

| టెస్ట్ తేదీలు: | TELPAS |
|---|---|
| అసెస్‌మెంట్ విండో<br>ఫిబ్రవరి 19 - మార్చి 29 | TELPAS గ్రేడ్‌లు K-12 వినడం, మాట్లాడటం, చదవడం మరియు రాయడం |
| **టెస్ట్ తేదీలు:** | **TELPAS ఆల్టర్నేట్** |
| అసెస్‌మెంట్ విండో<br>ఫిబ్రవరి 19 - మార్చి 29 | TELPAS ప్రత్యామ్నాయం గ్రేడ్‌లు 2-12 వినడం, మాట్లాడటం, చదవడం మరియు రాయడం |

TEA టెస్టింగ్ క్యాలెండర్ యొక్క పూర్తి వీక్షణ కొరకు ఇక్కడ *(texas.gov)* క్లిక్ చేయండి

## తల్లిదండ్రుల కొరకు TELPAS చిట్కాలు

STAAR మరియు TELPAS కొరకు సిద్ధమయ్యే విద్యార్థులకు సాయపడటానికి సహాయకర సమాచారాన్ని తల్లిదండ్రులు కనుగొంటారు. ఈ సహాయపడే చిట్కాలు మరియు కార్యకలాపాలు TELPAS. కొరకు సిద్ధం కావడంలో విద్యార్థులకు సాయపడవచ్చు. కార్యకలాపాలు TELPAS యొక్క నాలుగు భాషా డొమైన్‌లు—వినడం, మాట్లాడటం, చదవడం మరియు రాయడంపై దృష్టి కేంద్రీకరిస్తాయి.

____ క్లిక్ చేయండి నా బిడ్డ సిద్ధం కావడానికి ఎలా సాయపడాలి *(texasassessment.gov)*

## తల్లిదండ్రుల కొరకు STAAR చెక్‌లిస్ట్

తల్లిదండ్రులుగా, మీ బిడ్డ జీవితంలో విజయం సాధించడంలో సాయపడాలనే లక్ష్యం ఉంటుంది. వారు పాఠశాలలో మరియు STAAR టెస్ట్‌లో అత్యుత్తమంగా రాణించడానికి వారికి సాయపడటానికి మీరు ఏమి చేయగలరో ఇక్కడ ఉంది. చెక్‌లిస్ట్ యొక్క కాపీని ఇక్కడ డౌన్‌లోడ్ చేసుకోండి.

***https://www.texasassessment.gov/-/media/project/client-portals/texas/pdf/2020-2021/parents-checklist-3.pdf***

## మీ భవిష్యత్తు, మా మిషన్




### శనివారం, ఫిబ్రవరి 17, 2024 నాడు మాతో చేరండి మల్టీలింగ్వల్ తల్లిదండ్రులు మరియు కమ్యూనిటీ ఈవెంట్ కొరకు సమయం: 9:00 am - 12:00 pm



**Hattie Mae White Educational Support Center**

4400 W 18th St., Houston, TX 77092

ఈ ఈవెంట్ HISD కుటుంబాలు మరియు కమ్యూనిటీ సభ్యులు విద్యార్థులకు ఆఫర్ చేయబడ్డ కాలేజీ అవకాశాలకు సంబంధించిన టాపిక్‌లు విద్యానిపుణుల నుంచి నేర్చుకునే అవకాశాన్ని కల్పిస్తుంది.

## స్కూలు ఎంపిక అప్‌డేట్‌లు

HISD అనేది ఒక ఓపెన్ ఎన్‌రోల్ మెంట్ డిస్ట్రిక్ట్, ఇక్కడ ఒక కుటుంబం విద్యార్థి అవసరాలను తీర్చే డిస్ట్రిక్ట్‌లోని ఏదైనా పాఠశాలకు దరఖాస్తు చేసుకోవచ్చు. స్కూల్ ఛాయిస్ ప్రక్రియ ఒకే అప్లికేషన్ ద్వారా వందలాది పొరుగు మరియు ప్రత్యేక పాఠశాల ఎంపికల నుండి ఎంచుకోవడానికి కుటుంబాలను అనుమతిస్తుంది.

అప్లై చేయడానికి ఇక్కడ క్లిక్ చేయండి: ***choosehisd.my.site.com/Apply/SiteLanding***

| | |
|---|---|
| GT టెస్టింగ్ అభ్యర్థించడానికి తల్లిదండ్రుల కొరకు డెడ్‌లైన్ | 08-12-23 |
| ఫేజ్ వన్ అప్లికేషన్‌లు ఇప్పుడు ప్రారంభం అవుతాయి (లాటరీకి అప్లై చేయడం) | 18-01-24 |
| ఫేజ్ వన్ అప్లికేషన్ గడువు* | 23-02-24 |
| లాటరీ నోటిఫికేషన్ తేదీ ( స్కూలు వద్ద విద్యార్థి మ్యాచ్ చేయబడ్డాడు) | 26-03-24 |
| ఫేజ్ టూ అప్లికేషన్ తెరవబడుతుంది (లాటరీలో స్థానం అంగీకరించని మరియు ఇంకా వేరే పాఠశాల అసైన్ మెంట్ కావాలనుకునే విద్యార్థులు స్థలం అందుబాటులో ఉన్న ఏ పాఠశాలకైనా దరఖాస్తు చేసుకోవచ్చు.) | 26-03-24 |
| ఫేజ్ వన్ స్కూలు ఆమోద డెడ్‌లైన్ (తమ స్కూల్ మ్యాచ్‌ను అంగీకరించాలని అనుకునే విద్యార్థులు ఈ తేదీలోగా అంగీకరించాలి.) | 09-04-24 |
| ఫేజ్ రెండు అప్లికేషన్‌లు ముగియడం | త్వరలో రాబోతోంది |


### స్కూలు ఎంపిక ప్రక్రియ తేదీలు

స్కూలు ఎంపిక ప్రక్రియ యొక్క సాధారణ అవలోకనం వీడియోని చూడటానికి ఇక్కడ క్లిక్ చేయండి. ***https://youtu.be/6UUxLBqeHk4***

మరింత సమాచారం, ఈవెంట్‌ల పూర్తి క్యాలెండర్ మరియు వారి తదుపరి స్కూల్ ఛాయిస్ ఫెయిర్ ఈవెంట్ గురించి మరింత తెలుసుకోవడానికి HISD స్కూల్ ఛాయిస్ హోమ్ పేజీని సందర్శించండి:

**మార్చి 23, 2024, 9am-12pm**
**Lamar High School**
**HISD స్కూలు ఎంపిక/ హోమ్ పేజీ *(houstonisd.org)***

## సన్‌రైజ్ సెంటర్‌ను ఎలా యాక్సెస్ చేసుకోవాలి




- **ఒక సన్‌రైజ్ సెంటర్‌ను సందర్శించండి:** మీ కమ్యూనిటీలోని ఏదైనా సన్‌రైజ్ సెంటర్‌లోనికి స్వేచ్ఛగా వెళ్లండి. మా స్వాగతించే సిబ్బంది మీకు ఉండే ఎవరైనా ప్రశ్నలకు సాయపడటానికి లేదా మద్దతు అందించడానికి సిద్ధంగా ఉంటారు.
- **ఇక్కడ క్లిక్ చేయండి:** దయచేసి ఇన్‌టేక్ ఫారాన్ని నింపండి, మా సన్‌రైజ్ సెంటర్ టీమ్‌కు చెందిన ఒక సభ్యుడు వెంటనే మిమ్మల్ని సంప్రదిస్తారు.
- **స్కూలు సిబ్బందితో అనుసంధానం కావడం:** మీ క్యాంపస్ ర్యాప్‌ఎరౌండ్ స్పెషలిస్ట్, కౌన్సిలర్, టీచర్, లేదా నర్సును సంప్రదించండి. మీ నిర్దిష్ట అవసరాలకు ప్రత్యేకంగా రూపొందించబడ్డ సముచిత సన్‌రైజ్ సెంటర్ వనరులకు మిమ్మల్ని మార్గనిర్దేశం చేయడానికి వారు సన్నద్ధమై ఉంటారు.

### కోర్ ప్రోగ్రామింగ్ సర్వీస్‌లు

- వైద్య సంరక్షణ
- మానసిక ఆరోగ్యం
- క్యాష్ మేనేజ్‌మెంట్
- దుస్తులు/యూనిఫారం షాపు
- ఫుడ్ ప్యాంట్రీ & మార్కెట్‌లు
- విద్యార్థి మరియు తల్లిదండ్రుల సంపన్నత

అన్ని మా మల్టీలింగ్వల్ ప్రోగ్రామ్‌ల తల్లిదండ్రుల న్యూస్‌లెటర్‌లను యాక్సెస్ చేసుకోవడానికి ఇక్కడ క్లిక్ చేయండి లేదా QR కోడ్‌కు స్కాన్ చేయండి.




## మేయర్స్ ఆఫీస్ ఆఫ్ ఎడ్యుకేషన్







కాలేజీకి సిద్ధమయ్యేటప్పుడు హైస్కూలు విద్యార్థులకు మద్దతు అవసరం కావొచ్చు. ఉపకారవేతనాలు, కాలేజీ ప్లానింగ్ మద్దతు, మరియు ఆర్థిక సాయంపై సమాచారం కొరకు హ్యూస్టన్ సిటీ మేయర్ ఆఫీస్ ఆఫ్ ఎడ్యుకేషన్ పేజీని సందర్శించండి. ***https://www.houstontx.gov/education/ccp-scholarships.html***

CaféCollege హ్యూస్టన్ ద్వారా కాలేజీ ప్లానింగ్ కొరకు అదనపు మద్దతు కనుగొనండి. కార్నెగీ నైబర్ హుడ్ లైబ్రరీ మరియు సెంటర్ ఫర్ లెర్నింగ్ లోపల ఉంది. యువత, మొదటి సారి కాలేజీకి వెళ్లేవారు మరియు వయోజన అభ్యసకుల కొరకు ప్రీమియం వనరులను కనుగొనండి. సర్వీస్‌లు ఉచితంగా మరియు అభ్యసకులు అందరూ కాలేజీ మరియు కెరీర్ కొరకు సిద్ధంగా ఉన్నట్లుగా ధృవీకరించుకోవడానికి అనుభవం కలిగిన సిబ్బంది అందుబాటులో ఉంటారు.

వారు ఫైనాన్షియల్ ఎయిడ్ సాయం, కాలేజీలో నమోదు చేసుకోవడంలో సహాయాన్ని అందిస్తారు మరియు వారి వయోజన అక్షరాస్యత కార్యక్రమం వయోజన అభ్యాసకులకు అక్షరాస్యత నైపుణ్యాన్ని పొందడానికి ఉచితంగా ట్యూషన్ అందిస్తారు.

***https://houstonlibrary.org/cafecollege-houston***

## TEA వనరులు

మీ బిడ్డ విద్యాపరంగా విజయం సాధించేలా చూడటానికి మీకు మరియు మీ కుటుంబానికి సమాచారం మరియు వనరులను అందించడానికి ఈ TEA వెబ్ పోర్టల్ రూపొందించబడింది.
***ఇంగ్లీష్ అభ్యసన పోర్టల్-హోమ్ పేజీ (txel.org)***

ఎమర్జెంట్ బైలింగ్వల్ విద్యార్థులకు ఏవిధంగా మద్దతు ఇవ్వాలనే దాని గురించి సహాయకరమైన వనరులు, అప్‌డేట్‌లు మరియు ఘటనల సమాచారాన్ని పొందడానికి TXEL పోర్టల్‌కు సబ్‌స్క్రైబర్‌గా సైన్ అప్ చేయండి. సబ్‌స్క్రైబ్ చేయడానికి ఇక్కడ క్లిక్ చేయండి.




## కాలేజీ మరియు కెరీర్ ప్రిపరేషన్

విభిన్న రకాలైన ఉద్యోగాల గురించి తెలుసుకోవడంతోనే ఎలిమెంటరీలోనే ఉన్నప్పుడు కాలేజీ కొరకు సిద్ధం కావడం ప్రారంభం అవుతుంది. మిడిల్ స్కూలులో, విభిన్న కెరీలర్‌ల కొరకు వారు సిద్ధం కావడంలో సాయపడేందుకు లభ్యమయ్యే విబిన్న రకాలైన క్లాసుల గురించి విద్యార్థులు సంభాషణలు ప్రారంభిస్తారు. **'కెరీర్ ప్రిపరేషన్ ప్రాముఖ్యత: మీ డ్రీమ్ జాబ్ కొరకు ఎలా ప్లాన్ చేయాలి,"** అనే కథనం దాని గురించే మాట్లాడుతుంది. కెరీర్ ప్రిపరేషన్ ఆనేది హైస్కూలు దశలోనే ప్రారంభం అవుతుందని ఆర్టికల్ వివరిస్తుంది. హైస్కూలులోనికి ప్రవేశించడానికి ముందు వారి ఆసక్తులు ఏమిటో తెలుసుకోవడం సహాయపడుతుంది. ఇది వారు హైస్కూలు గ్రాడ్యుయేట్ కావడానికి ముందు సరైన తరగతులు తీసుకునే అవకాశాలను పెంచుతుంది.

నేటి జాబ్ మార్కెట్ కోసం సిద్ధం కావడానికి మీకు ఆసక్తి ఉన్న కొన్ని కెరీర్ మార్గాలను కనుగొనడం, వివిధ కెరీర్ ఎంపికల గురించి తెలుసుకోవడం మరియు కౌన్సిలర్‌లతో మాట్లాడటం అత్యుత్తమ మార్గం అని కథనం పేర్కొంటోంది. అలానే ఈ కథనం విద్యార్థులు విద్యను అభ్యసించడం కొనసాగించేటప్పుడు, ఓరల్ కమ్యూనికేషన్, టీమ్ వర్క్ మరియు క్రిటికల్ థింకింగ్ అనేవి కాలేజీ మరియు కెరీర్ రెండింటిలోనూ విద్యార్థి విజయం సాధించడాన్ని మెరుగుపరచడానికి దోహదపడతాయని కూడా పునరుద్ఘాటించింది.
***తల్లిదండ్రులు మరియు కుటుంబాల న్యూస్‌లెటర్‌లు (smore.com)***